ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 86 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 6 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## నీట్‌ను రద్దు చేయలేం

### సుప్రీంలో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, జులై 5 (ప్రభాత ఉదయం): నీట్ యూజీ పరీక్షను రద్దు చేయలేమని కేంద్రం స్పష్టం చేసింది. నీట్ పరీక్ష రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్ష గోప్యతకు భంగం కలిగినట్లు సరైన ఆధారాలు లేనందున మొత్తం పరీక్షను రద్దు చేయడం సహేతుకం కాదని పేర్కొంది. పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు కేంద్రం న్యాయస్థానానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్ లీకేజీలో నిందితులను అరెస్టు చేశామని.. ఈ అంశంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించామని తెలిపింది. భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లేవని.. మొత్తం నీట్ పరీక్షను రద్దు చేయడం సరికాదని చెప్పింది.

# నల్లమల్లలో మంత్రులు ఎమ్మెల్యేల బృందం టూరిజం స్టడీ టూరు



### మీడియాకు నో ఎంట్రీ
### ఇతరులకు ఒకే
### ఎన్‌టిసిఏ గైడ్లెన్స్, షరతులు
### కొందరికినా?.. అటవీ శాఖ అధికారుల తీరుపై సర్వత్రా చర్చ

అచ్చంపేట, జూలై 5 (ప్రభాత ఉదయం): నల్లమల ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మీర్చేందుకు అవసరమైన ప్రాంతాలను పరిశీలించి నివేదిక తయారు చేసేందుకు గాను ఇద్దరు మంత్రులు, ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలంలోని పర్యాటక ప్రదేశాల సందర్శనకు శుక్రవారం వెళ్లారు. కాగా ఫారెస్ట్ శాఖ, టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మీడియాకు మాత్రం అనుమతి లేదని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఇతరులకు మాత్రం అనుమతి ఉంటుందా ? మీడియాకు మాత్రం ఎందుకు ఉండదు ? ఇలా చేదు అనుభవం ఎదురయింది.

**ఎన్ టి సి ఏ రూల్స్ ప్రకారం..**

వైల్డ్ యానిమల్స్ మేట్ టైమ్ కావడంతో నేషనల్ టైగర్ రిజర్వేషన్ ఆఫ్ అథారిటీ వారి ఆదేశానుసారం జులై 1 నుండి సెప్టెంబర్ 31 వరకు ఫారెస్ట్ లోకి నో ఎంట్రీ విధించారు. ఈ క్రమంలో అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటన ప్రాముఖ్యత సంతరించుకున్నప్పటికి అభివృద్ధిలో భాగంగా పర్యటన కాబట్టి ఇబ్బంది లేదు. కానీ మీడియాకు అనుమతులు లేకున్నా ఫారెస్ట్ అధికారులు లాంచనాలతో కొందరు కాంగ్రెస్ పార్టీ





నాయకులకు మాత్రం మంత్రులూ, అధికారులకు ధీటుగా సఫారీ వాహనం కేటాయించి అడవిలోకి పంపడంపై స్థానికంగా దుమారం రేపుతోంది. కాగా పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు కు సఫారీ వెహికిల్ లేక కొంత సేపు ఇబ్బంది పడడం గమనార్హం. ఈ యాత్ర నేపథ్యంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు వారు వ్యవహరించిన తీరుతో.. చట్టానికి కొందరు మాత్రమే చుట్టాలు మరికొందరు కాదు అన్నట్లుగా ఉందని చర్చనీయాంశంగా మారింది. మీడియాకు ఎంట్రీ లేకపోవడంతో అటవీ శాఖ అధికారుల పట్ల మీడియా అసంతృప్తి వ్యక్తం చేసింది.

# నేడు తెలంగాణ, ఏపీ సీఎంల భేటీ

### ఇరు రాష్ట్రాల సీఎంలు తొలిసారి భేటీ
### ప్రగతి భవన్ లో అధికారుల ఏర్పాట్లు పూర్తి
### విభజన సమస్యలపై చర్చించే అవకాశం
### షెడ్యూలు 9, షెడ్యూలు 10 సంస్థల విభజనపై చర్చ!
### విద్యుత్తు సంస్థలకు బకాయిలపైనా చర్చలు



హైదరాబాద్, జులై 5 (ప్రభాత ఉదయం): రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సమయం దగ్గర పడుతోంది.. ఇప్పటికే ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. మరోవైపు.. హస్తిన పర్యటన ముగించి.. హైదరాబాద్‌లో అడుగుపెట్టనున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. ఇక, నేడు ప్రజా భవన్ వేదికగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశం కాబోతున్నారు.. ఈ నెల ఆరో తేదీన భేటీ అవుదామనే ప్రతిపాదనను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు ఏపీ సీఎం.. దానికి అంగీకరించారు తెలంగాణ ముఖ్యమంత్రి.. అయితే, ఈ భేటీలో ఏ అంశాలపై చర్చ సాగనుంది అనేది ఆసక్తికరంగా మారింది.. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన బకాయిలు ఏమున్నాయనే కోణంలో ఏపీ ప్రభుత్వం సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.. షెడ్యూల్ 9,10 పరిధిలోని సంస్థల విభజన.. ఆస్తుల పంపకాల వంటివి ఇంకా తేలాల్సి ఉంది. ఆర్టీసీ ..మిగతా 2లో



## ఇప్పటికే డబుల్ సిక్సర్ కొట్టాం

### మరో సిక్సర్ రేవంత్ కొడతారు
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, జులై 5 (ప్రభాత ఉదయం): ఇప్పటికే డబుల్ సిక్సర్ కొట్టామని.. మరో సిక్సర్ సీఎం రేవంత్ రెడ్డి కొడతారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. గత రాత్రి ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్న నేపథ్యంలో ఆది శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం అని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. అసలు తెలంగాణలో ఫిరాయింపులను మొదలుపెట్టింది ఎవరో అందరికీ తెలుసని అన్నారు. మీరు ఫిరాయింపులను ప్రోత్సాహించినప్పుడు మీ సోయి ఎటుపోయిందని బీఆర్ఎస్ నేతలపై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన ఫామ్ హౌజ్‌కే పరిమితమైన కేసీఆర్.. ఇప్పుడు కహానీలు చెప్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఉండలేకనే ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని.. గత రాత్రి ఆరుగురు ఎమ్మెల్సీలు హస్తం గూటికి చేరుకున్నారని.. డబుల్ సిక్సర్ కొట్టామని అన్నారు. మరో సిక్సర్ సీఎం రేవంత్ రెడ్డి కొట్టడానికి ..మిగతా 2లో



## టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత

### ముట్టడికి నిరుద్యోగ జేఏసీ నేతల యత్నం
### అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు
### ప్రభుత్వ తీరును తప్పుపట్టిన హరీష్ రావు

హైదరాబాద్, జులై 5 (ప్రభాత ఉదయం): టీజీపీఎస్సీ వద్ద శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయం ముట్టడికి నిరుద్యోగ జేఏసీ నేతలు , ఇతర విద్యార్థి సంఘాల నాయకులు యత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరగడంతో ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ నోటిఫికెషన్లు విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. టీజీపీఎస్సీ శాంతియుత ముట్టడికి నిరుద్యోగ జేఏసీ పిలుపునిచ్చింది. ప్రధానంగా మూడు డిమాండ్లతో ముట్టడికి పిలుపునిచ్చింది. గ్రూప్ 2,3 పోస్టులు పెంచి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేసి, అక్టోబర్‌లో 25,000 పోస్టులతో మెగా డీఎస్సీ పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్ 1లో 1:100ను అమలుపరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా ముందస్తుగా పోలీసులు భారీగా మోహరించారు. విద్యార్థులను ఎక్కడిక్కడ అదుపులోకి తీసుకుంటున్నారు. టీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ..మిగతా 2లో

## రేవంత్ సర్కార్ వ్యూహాత్మక నిర్ణయం

### బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్న కాంగ్రెస్
### డైలమాలో పడ్డ బీఆర్ఎస్ పార్టీ క్యాడర్
### ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరికతో విస్మయం




హైదరాబాద్, జులై 5 (ప్రభాత ఉదయం): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలనాటికి ఎమ్మెల్యేల బలం పెంచుకునేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా పథకాలు రచిస్తోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ బీఆర్ఎస్ ను మానసికంగా బలహీనంగా మార్చేస్తోంది. కనీసం ఆ పార్టీ నుంచి ఎవరెవరు కాంగ్రెస్ లో చేరుతున్నారో కూడా తెలియనీయకుండా..లీకులకు బ్రేకులు వేసి మరీ చేర్చుకుంటోంది. సొంత పార్టీ నేతలే ఒకరిని ఒకరు అనుమానాస్పదంగా చూసుకునే పరిస్థితి ఏర్పడింది బీఆర్ఎస్ కు. అసలేం జరుగుతోందో తెలియని డైలమాలో ఉంది ఆ పార్టీ క్యాడర్ మొత్తం. ఇలాంటి పరిస్థితిలో బీఆర్ఎస్‌కు మరో భారీ దెబ్బ తగిలింది. గురువారం అర్ధరాత్రి ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకేసారి కాంగ్రెస్‌లో చేరడం సంచలనం రేపింది. ఎక్కడా కూడా హడావుడి లేకుండా, ఎలాంటి ముందస్తు ఊహాగానాలకు తావివ్వకుండా ఎమ్మెల్సీల చేరిక జరిగింది. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకొన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్?తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాసు మున్షీ, ..మిగతా 2లో



### కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క

## లీగల్ నోటీసులు!

### తన ప్రతిష్టకు భంగం కలిగేలా వీడియో పెట్టారంటూ ఆరోపన

హైదరాబాద్, జులై 5 (ప్రభాత ఉదయం): కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి, తన ప్రతిష్టకు భంగం కలిగేలా వీడియో పెట్టారంటూ మంత్రి ఆరోపించినట్లు సమాచారం. లిఖిత పూర్వకంగా క్షమాపణలు చెప్పాలని సీతక్క లీగల్ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## బ్రిటన్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీకి ఘోర పరాజయం

### పోటీచేసి ఓడిపోయిన ఇద్దరు ప్రవాస తెలుగు అభ్యర్థులు

2

# నేడు తెలంగాణ, ఏపీ సీఎంల భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన వ్యవహారంగా ఉంది. అలాగే ట్రాన్స్కో, ఉన్నత విద్యా మండలి, పట్టాణభివద్ధి శాఖ పరిధిలోని ఏపీ హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏపీకి రావాల్సి ఉంది. ఈ అంశాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్టు సమాచారం.. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న క్రమంలో తెలంగాణ నుంచి రావాల్సిన నిధుల్లో కొంత మొత్తం వచ్చినా.. ఏపీకి కాస్తో కూస్తో ఆర్థిక ఊరట ఉంటుందనేది ప్రభుత్వ పెద్దల భావనగా ఉందట%చి% దీంతో పాటు.. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలు.. నదీ జలాల వాటాల గొడవలు.. డిస్కంలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గొడవ వంటివి కూడా సీఎంల భేటీలో ప్రస్తావనకు తెచ్చేలా ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఇప్పటికీ కొంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడి వారు ఇక్కడ.. ఇక్కడి వారు అక్కడ అనే రీతిలో పని చేస్తున్నారు. ఏపీకి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి. అలాంటి వారి విషయంలో ఏం చేయాలనే దానిపై క్లారిటీకి రావాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఏపీ నుంచి తమను రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగుల కోరుతున్నారు. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నారు. సచివాలయం, హెచ్వోడీలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని కోరుతోన్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. సీనియార్టీ కొల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని తెలంగాణ ఉద్యోగులు అంటున్నారు. విభజన జరిగి పదేళ్లైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగుల ఆవేదన చెందుతున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని రెండు రాష్ట్రాల సీఎంలను అభ్యర్థిస్తున్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. ఈ విషయం మీద సీఎంల భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక అన్నింటికంటే ముఖ్యం.. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రతి అంశంలోనూ గొడవలు పడుతూ ఉంటే.. కేంద్రం జోక్యం అనివార్యమవుతుంది. దీంతో పరిస్థితి మరింత జఠిలం కావడం తప్ప.. సమస్య సులువుగా పరిష్కారం కాదనేది ప్రభుత్వ పెద్దల ఆలోచన. దీంతో ముందుగా ఈజీగా సాల్వ్ అయ్యే పరిష్కారాలేంటో చూసుకుని.. వీలైనంత త్వరగా మెజార్టీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుందట.. అయితే, ఈ భేటీలో రెండు రాష్ట్రాల సీఎంలతో పాటు.. ఇంకా ఎవరెవరు పాల్గొంటారు.. అజెండా ఏంటి అనేదానిపై మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.





## టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత

**మొదటి పేజీ తరువాయి...**

స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. కాగా నిరుద్యోగులు, విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. హామీలు ఇచ్చి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, డిమాండ్ల సాధనే లక్ష్యంగా టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సోకాల్డ్ ప్రజాపాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా? అని ప్రశ్నించారు. తమ గోసను రిప్రెజెంటేషన్ ద్వారా చెప్పుకునే అవకాశం కూడా లేదా అని నిలదీశారు. ఒక వైపు ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ... నిరుద్యోగుల గొంతులను, హక్కులను అణగదొక్కే కుట్రలకు రేవంత్ సర్కారు పాల్పడుతోందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ ప్రజాపాలన కాదని 'అప్రజాస్వామ్యపాలన' అని ఉద్యోగాల కోసం పుస్తకాలు పట్టుకొని చదవాల్సిన విద్యార్థులను నడిరోడ్డుకు ఈడ్చి ధర్నాలు, ఆందోళనలు చేసే దుస్థికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని హరీష్ రావు విమర్శించారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖం తిప్పుకుంటే విద్యార్థులకు నిరుద్యోగులకు తోడు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు.. డిమాండ్లు సాధించే దాకా.. వదిలిపెట్టమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల తరుపున గొంతెత్తుతామని, నిర్వారామ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగుల అరెస్టులను తక్షణం నిలిపివేయాలని, నిర్బంధించిన వారిని, అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు అన్నారు.




37.5 కోట్ల భారతీయ

## కస్టమర్ల డాటా హ్యాక్

### డేటా ఉల్లంఘన ఆరోపణలపై దర్యాప్తు చేస్తామన్న ఎయిర్‌టెల్

న్యూఢిల్లీ, జులై 5 (ప్రభాత ఉదయం): భారతదేశంలోని టాప్ టెలికాం కంపెనీల్లో ఒకటిగా పరిగణించబడుతున్న ఎయిర్‌టెల్ ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. ఇటీవల రీఛార్జ్ ప్లాన్ లను పెంచిన సంగతి తెలసిందే. కానీ ప్రస్తుతం కంపెనీకి చెందిన 37 కోట్ల మందికి పైగా వినియోగదారుల డేటాను తాను దొంగిలించానని ఓ హ్యాకర్ పేర్కొన్నాడు. కస్టమర్ల వ్యక్తిగత వివరాలను ప్రముఖ హ్యాకింగ్ ఫోరమ్‌లో విక్రయానికి ఉంచుతున్నట్లు ఓ హ్యాకర్ తాజాగా ప్రకటించాడు. దీంతో ఒక్కసారిగా వినియోగదారులు కంగారు పడ్డారు. ఇది భారతదేశంలో ఆందోళన కలిగించే అంశంగా మారింది. తాజాగా ఈ ప్రకటనపై ఎయిర్‌టెల్ స్పందించింది. ఎయిర్‌టెల్ ఇండియా డేటా ఉల్లంఘన ఆరోపణలపై స్పందిస్తూ.. తాము క్షుణ్ణంగా దర్యాప్తు చేశామని, ఎయిర్‌టెల్ సిస్టమ్‌ల నుంచి ఎటువంటి ఉల్లంఘన జరగలేదని నిర్ధారిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. డార్క్ వెబ్ ఇన్‌ఫార్మర్ ద్వారా వెలువడిన తప్పుడు డేటా ఉల్లంఘనగా దీన్ని అభివర్ణించింది. దీంతో ఎయిర్ టెల్ యూజర్లు ఊపిరిపీల్చుకుంటున్నారు. అయితే అంతకు ముందు డార్క్ వెబ్‌లో ఓ పోస్ట్ ప్రకారం, '%వల్గవఅ%' అనే మారుపేరుతో హ్యాకర్ 37.5 కోట్ల మంది ఎయిర్‌టెల్ ఇండియా కస్టమర్ల మొబైల్ నంబర్, పుట్టిన తేదీ, తండ్రి పేరు, ఆధార్ ఐడీ, ఇమెయిల్ ఐడీ, ఇతర వివరాలతో కూడిన డేటాబేస్‌ను విక్రయానికి ప్రయత్నించాడు. క్రిప్టోకరెన్సీలో చెల్లించాల్సిన దీనికి 41 లక్షల రేటు పెట్టాడు. దీంతో కస్టమర్లు కంగారు పడ్డారు. స్పందించిన టెలికాం కంపెనీ తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నాడని..ప్రకటించింది.

## తెలంగాణ శాసనమండలి ఉనికికి ప్రమాదం

### మండలిలో కనీసం సీట్లు 40 ఉండాలి

### మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్

హైదరాబాద్, జులై 5 (ప్రభాత ఉదయం): తెలంగణ శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడిందని మాజీ ఎంపీ బోయిన్‌లపల్లి వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శాసన మండలి పూర్తిగా రద్దు అయ్యే ప్రమాదం ఉంది అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ విరీడియాతో మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 పకారం శాసన మండలిలో కనీసం సీట్లు 40 ఉండాలని, అంత కంటే తక్కువ ఉండకూడదన్నారు. శాసనసభ సీట్లలో మూడో వంతు కౌన్సిల్ సభ్యులు ఉండాలన్నారు. కేంద్రం ప్రభుత్వం గత టర్మ్‌లో చేసిన రాజ్యాంగ సవరణతో ప్రస్తుతం శాసన మండలి ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేను తొలగించిందని, దీంతో తెలంగాణ అసెంబ్లీలో శాసనసభ్యుల సంఖ్య 119కి తగ్గిందన్నారు. గత అసెంబ్లీ టర్మ్ ముగిసే వరకు ఆంగ్లో ఇండియన్ పదవీ కాలం ఉందని, దీంతో గత అసెంబ్లీ సమయం ముగిసే వరకు ఎలాంటి ముప్పు రాలేదని వినోద్ కుమార్ తెలిపారు. కానీ కేంద్రం చేసిన రాజ్యంగ సవరణ కొత్త అసెంబ్లీ నుంచి అమల్లోకి వచ్చిందని, ఇప్పుడు ఆంగ్లో ఇండియన్ సభ్యుడు అసెంబ్లీలో లేరని దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 119 మాత్రేనని, దాని ప్రకారం రాజ్యాంగ నిబంధనలు 1/3 కౌన్సిల్ సభ్యుల సంఖ్య 39కి పడిపోయిందన్నారు. రాజ్యాంగం ప్రకారం కనీసం 40 మంది సభ్యులు ఉండాలనే నిబంధన ఉల్లఘించినట్లుగా అవుతుందన్నారు. దీనిపై ఎవరైనా కోర్టు వెళితే వెంటనే మండలి రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. తెలంగాణ శాసన మండలి కొనసాగాలి అంటే అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగాలని, చంద్రబాబు పస్తుతం కేంద్రంలో కీలకంగా ఉన్నారని, శనివారం నాటి ఇద్దరు సీఎంలు కలిసి అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపుకు కృషి చేయాలని ఆయన సూచించారు. విభజన చట్టం 26 సెక్షన్ ప్రకారం తెలంగాణలో 153కు, ఏపీలో 225కు అసెంబ్లీ సీట్లను పెంచాల్సి ఉందన్నారు. గతంలో అసెంబ్లీ సీట్లను పూనర్విభజన చేయాలని కోరినా కేంద్రం స్పందించలేదని, కుంటి సాకులు చూపిందన్నారు. కానీ జమ్ము కశ్మీర్ లో అసెంబ్లీ సీట్లను పెంచుకున్నారని, కేంద్రానికి ఇష్టం ఉంటే సీట్లను పెంచుకుంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుతో మాట్లాడి విభజన చట్టంలో పేర్కొన్న విభజన చట్టంలో పేర్కొన్న విధంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే విధంగా చూసి తెలంగాణ మండలి కొనసాగే విధంగా చూడాలన్నారు. శాసనమండలి అవసరమమని, పార్లమెంట్‌లో బిల్లు వచ్చిననాడు తాను సుదీర్ఘంగా ప్రసంగించానని ఆయన గుర్తు చేశారు. శాసనమండలిని కొనసాగించడానికి ప్రయత్నం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచించారు.

## ఇప్పటికే డబుల్ సిక్సర్ కొట్టాం

**మొదటి పేజీ తరువాయి...**

సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేసీఆర్ మీద నమ్మకం లేకనే ఆ పార్టీ నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు ఆది శ్రీనివాస్.రైతు రుణమాఫీపై బీరాలు పలికిన హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయడానికి రెడీగా ఉండాలన్నారాయన. ఏకకాలంలో రూ.31 కోట్లతో రుణమాఫీ చేస్తామని.. ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. అసలు హరీష్ రావుని మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు చేశారు ఆది శ్రీనివాస్.



## వెయిటింగ్ కష్టాలకు స్వస్తి పలకనున్న రైల్వేశాఖ

### సాధారణ కోచ్ సంఖ్య పెంచే ఆలోచనలో కేంద్రం

న్యూఢిల్లీ, జులై 5 (ప్రభాత ఉదయం): పండుగల సమయంలో రైళ్లలో టిక్కెట్లు దొరకడమే పెద్ద సమస్యగా మారింది. కొన్ని వారాలకు ముందుగానే టికెట్ బుక్ చేసుకున్నా..నిరీక్షణ తప్పదు. అయితే రానున్న రెండేళ్లలో టిక్కెట్ల వెయిటింగ్ కష్టాలకు స్వస్తి పలకాలని రైల్వేశాఖ ప్లాన్ చేసింది. ఇక ప్రయాణికులు కొన్ని రోజులు మందుగా టికెట్ బుక్ చేసుకున్నా.. సీట్ దొరికే అవకాశం రానుంది. ఎలా అనుకుంటున్నారా..? రైల్వే శాఖ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2024-25 మరియు 2025-26 సంవత్సరాల్లో 10,000 నాన్-ఏసీ కోచ్‌లను తయారు చేయాలని మంత్రిత్వ శాఖ యోచిస్తోంది. దాని నెట్‌వర్క్‌లో సామాన్యుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి.. ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4,485 నాన్-ఏసీ కోచ్‌లను, 2025-26లో మరో 5,444 కోచ్‌లను ప్రవేశపెడతామని మంత్రిత్వ శాఖ ఉత్పత్తిని పెంచే ప్రణాళికను వెల్లడిస్తూ ఓ సీనియర్ అధికారి తెలిపారు. అదనంగా.. రైల్వే తన రోలింగ్ స్టాక్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడానికి 5,300 కంటే ఎక్కువ సాధారణ కోచ్‌లను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ప్రతిష్టాత్మక ప్రణాళిక గురించి ఆయన మాట్లాడుతూ.. "భారతీయ రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2,605 సాధారణ కోచ్‌లను తయారు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇందులో ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి రూపొందించిన ప్రత్యేక అమత్ భారత్ జనరల్ కోచ్‌లు కూడా ఉన్నాయి. నాన్-ఏసీ స్లీపర్ కోచ్‌లు, ఎస్ఎల్ఆర్ (సిట్టింగ్-కమ్-లగేజ్ రేక్) కోచ్‌లు, అమత్ భారత్ కోచ్‌లు, హై కెపాసిటీ పార్శిల్ వ్యాన్‌లు, ప్యాంట్రీ కోచ్ లు కూడా తయారు చేస్తారు. భారతీయ రైల్వే కూడా 2025-26లో 2,710 కొత్త జనరల్ కోచ్‌లను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసింది. అమత్ భారత్ జనరల్ కోచ్‌లు అధునాతన ఫీచర్లతో ప్రారంభిస్తారు. ఇందులో 1,910 నాన్ ఏసీ స్లీపర్ కోచ్‌లు, 514 సీటింగ్ కమ్ లగేజ్ ర్యాక్ కోచ్‌లను కూడా ప్రారంభించనున్నారు. నిరీక్షణ టిక్కెట్ల సమస్యకు ముగింపు పలకడమే రైల్వే లక్ష్యం. అందుకోసం వేలాది కొత్త కోచ్‌లను తయారు చేస్తున్నాం." అని పేర్కొన్నారు.

## ఆగస్టు 11న రెండు విడతల్లో నీట్ పీజీ పరీక్ష

### నీట్ పీజీ పరీక్ష షెడ్యూల్ విడుదల

న్యూఢిల్లీ, జులై 5 (ప్రభాత ఉదయం): నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పీజీ పరీక్ష షెడ్యూల్ విడుదల చేసింది. ఆగస్టు 11న రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్టీయే పేర్కొంది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ అంశం దేశవ్యాప్తంగా వివాదం రేపిన విషయం తెలిసిందే. దీంతో జులై 23న జరగాల్సిన నీట్ పీజీ పరీక్షను ముందు జాగ్రత్త చర్యగా వాయిదా వేసింది ఎన్టీయే. ప్రస్తుతానికి, మెడికల్ ప్రవేశ పరీక్ష నిర్వహణ సంస్థ పరీక్ష తేదీని మాత్రమే ప్రకటించింది ఎన్టీయే. అడ్మిట్ కార్డులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయలేదు. పరీక్షకు 10 నుంచి 15 రోజుల ముందు అడ్మిట్ కార్డులు విడుదల చేసే అవకాశం ఉంది.




## బ్రిటన్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీకి ఘోర పరాజయం

### పోటీచేసి ఓడిపోయిన ఇద్దరు ప్రవాస తెలుగు అభ్యర్థులు

లండన్, జులై 5 (ప్రభాత ఉదయం): బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని రిషి సునాక్ ఓటమి పాలయ్యారు. గత 14 ఏళ్లుగా ఎదురులేని కన్జర్వేటివ్ పార్టీకి ఈసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 4న ఎన్నికలు ముగియగా శుక్రవారం ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించింది. ఆ పార్టీ తరఫున కీర్ స్టార్మర్ ప్రధాని అభ్యర్థిగా ఉన్నారు. ఈ పార్టీ మెజార్టీ మార్క్ దాటి 360కి పైగా స్థానాలను కైవసం చేసుకోగా.. ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 80 సీట్లకు పైగా విజయం సాధించింది. అధికారం చేజిక్కించుకోవాలంటే 326 స్థానాల్లో గెలుపొందాలి. ఈ రెండు ప్రధాన పార్టీలతో పాటు లిబరల్ డెమోక్రాట్లు, గ్రీన్ పార్టీ, స్కాటిష్ నేషనల్ పార్టీ, ఎస్‌డీఎల్‌పీ, డెమోక్రాటిక్ యూనియనిస్ట్ పార్టీ, షిన్ ఫీన్, ప్లయిడ్ కమ్రి, వర్కర్స్ పార్టీ, యాంటీ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ పార్టీతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో నిలిచారు. కాగా, ఈ ఎన్నికల్లో భారత సంతతి అభ్యర్థులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఇద్దరు తెలుగు వ్యక్తులు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అంతర్జాతీయ వక్త, రచయితగా పేరొందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఆయన నార్త్ బెడ్‌ఫోర్డ్‌ర్ స్థానం నుంచి పోటీ చేయగా.. ఊహించని ఫలితం ఎదురైంది. ఈ స్థానంలో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన రిచర్డ్ ఫుల్లర్ 19,981 ఓట్లతో విజయం సాధించారు. నాగరాజు 14,567 ఓట్లతో రెండో స్థానానికే పరిమితమయ్యారు. ఈయన స్వస్థలం తెలంగాణలోని సిద్ధిపేట జిల్లా కోహెడ్ మండలంలోని శనిగరం. యూకేలోని ప్రఖ్యాత వర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్‌లో పాలనా శాంలో పీజీ పూర్తి చేశారు. నాగరాజు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు బంధువు. అలాగే, మరో తెలుగు సంతతి వ్యక్తి చంద్ర కన్నెగంటి సైతం కన్జర్వేటివ్ పార్టీ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈయన స్టోక్ ఆన్ ట్రెంట్ సెంట్రల్ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఇక్కడ లేబర్ పార్టీకి చెందిన గారెత్ స్నెల్ విజయం సాధించగా.. చంద్ర 6,221 ఓట్లతో మూడో స్థానానికే పరిమితమయ్యారు. చంద్ర నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందినవారు. చదువు పూర్తయిన తర్వాత లండన్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. జనరల్ ప్రాక్టిషనర్‌గా సేవలందిస్తూనే రాజకీయాల వైపు అడుగులు వేశారు. స్టోక్ ఆన్ ట్రెంట్ నగరంలో రెండుసార్లు కౌన్సిలర్‌గా, ఒకసారి మేయర్‌గా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. మరోవైపు, యూకే ఎన్నికల్లో ఓడిపోయిన రిషి సునాక్ ప్రధాని పదవికి రాజీనామా చేశారు. బంకింగ్‌హమ్ ప్యాలెస్‌లోని కింగ్ ఛాల్ంగస్‌ని కలిసి తన రాజీనామాని సమర్పించారు. ప్రజల ఆగ్రహాన్ని అర్థం చేసుకున్నానని.. ఎన్నికల్లో పార్టీ ఓటమికి పూర్తిగా తానే బాధ్యత వహిస్తానని స్పష్టం చేశారు. దేశం కోసం తాను ఏమి చేయగలనో అన్నీ చేశానని.. ప్రజాతీర్పుని గౌరవించాల్సిన అవసరముందని అన్నారు.

## రేవంత్ సర్కార్ వ్యూహాత్మక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలు ఉన్నారు. ఇకపై కంటిన్యూగా జాయినింగ్స్ ఉంటాయని టీపీసీసీకి చెందిన నేతలు చెబుతున్నారు.. తమ టార్గెట్ 25 మంది ఎమ్మెల్యేలని, ఇప్పటికే ఆరుగురు చేరగా, త్వరలో మిగతా వారంతా చేరుతారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలతో కలుపుకుంటే ప్రస్తుతం అధికార పార్టీ సభ్యుల సంఖ్య 71కి చేరుకుంది. కాగా తెలంగాణ శాసన మండలిలో కూడా ఆధిక్యం కోసం కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40. ప్రస్తుతం 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ఆరుగురు మాత్రమే సభ్యులు న్నారు. తాజాగా ఆరుగురు సభ్యులు చేరడంతో వారి బలం 12కు చేరింది. వామపక్ష ఎమ్మెల్సీ మద్దతుతో కలిపితే 13కు చేరుతుంది. కాంగ్రెస్ పార్టీకి మరో ఐదారు సీట్లు ఉంటే మండలిలో కూడా మెజారిటీ దక్కుతుంది. ప్రస్తుతం తెలంగాణ మండలిలో బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నారు. కీలక బిల్లులను నెగ్గించుకునే రేవంత్ ప్రభుత్వం ఇబ్బందులు లేకుండా ముందుకు సాగే వీలుంటుంది. బీఆర్?ఎస్? ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, భాను ప్రసాద్, దండె విఠల్, ఎం.ఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్ పార్టీ మారారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఓ టటల్ సమావేశమైన వారు రాత్రి 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి హస్తిన పర్యటన ముగించుకుని ఇంటికి చేరుకోగానే వారు పార్టీలో చేరారు. సీఎం ఢిల్లీ నుంచి వచ్చిన నిమిషాల్లోనే చేరికల కార్యక్రమం చకచకా పూర్తవడం గమనార్హం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లో చేరబోతున్నారని గత కొన్ని రోజుల నుంచి పొలిటికల్ వర్గాల్లో విస్తతంగా చర్చ జరుగుతున్నది. ఫలానా ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారంటూ మీడియా సర్కిళ్లలోనూ డిస్కషన్స్ జరుగుతూనే ఉన్నాయి. కానీ పార్టీ తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలతో ఎవరు, ఎప్పుడు పార్టీ చేంజ్ అవుతున్నారనే విష యం ఇటు పబ్లిక్‌తో పాటు పార్టీ నేతలకూ తెలియ దం లేదు. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ప్రతిపక్ష పార్టీలకు చిక్కకుండా అమలవుతున్నాయని కాం గ్రెస్ పార్టీ నేతలు సంతోష పడుతున్నారు. తాను పార్టీ మారడం లేదని స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన దానం నాగేందర్.. ఆ మరుసటి రోజే కాంగ్రెస్ కండువా



కప్పుకున్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన తాను కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయనని చెప్తూనే భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని స్ట్రాంగ్ గా చెప్పిన పోచారం శ్రీనివాసరెడ్డి సైతం కాంగ్రెస్ కండుమా మార్చుకున్నారు. ఇలా మొదటినుంచి తాము పార్టీ మారమని చెబుతూనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో బీఆర్ఎస్ పార్టీలో ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మకూడదో.. తెలియడం లేదు.

### రాజేంద్రనగర్‌లోని గిరిజన బాలుర ఐఐటీ స్టడీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్

బుద్వేల్, జూలై5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని గిరిజన బాలుర ఐఐటి స్టడీ సెంటర్ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్ .శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐఐటి, ఎన్ఐటి, మెడిసిన్, ఇంటర్మీడియట్ ఫలితాలను, కళాశాల టైం టేబుల్ పై ప్రిన్సిపాల్ , సిబ్బందితో రివ్యూ నిర్వహించి మరింత ఫలితాలు సాధించడానికి తగు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సరియైన విధానంలో ఉపయోగించుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రేరణ కలిగించారు. డైనింగ్ హాల్ ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హరితహారం లో భాగంగా మొక్కను నాటి కళాశాల పరిసరాలలో మరింత గ్రీనరీ పెంచాలని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట గురుకులాల డిప్యూటీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ కళ్యాణి , ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్


విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న డాక్టర్ ఎ. శరత్

### ఫోక్సో కేసులో ఓ వ్యక్తికి

# 10 సంవత్సరాల జైలు శిక్ష

### రూ.10వేల జరిమాన

రాజేంద్రనగర్, జూలై5(ప్రభాత ఉదయం): ఫోక్సో కేసులో ఒకరికి రాజేంద్రనగర్ కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలిస్ స్టేషన్ పరిదిలో 2017 లో శంషాబాద్ కి చెందిన మైనర్ బాలికను హుడా కాలనీకి చెందిన జర్పుల శివ నమ్మించి మోసం చేసి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ కేసులో రాజేంద్రనగర్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి పి. ఆంజనేయులు నేరం రుజువు కావడంతో ముద్దాయికి 10 సంవత్సరములు జైలుశిక్ష , రూ.10 వేల రూపాయిల జరిమానా విధించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేంకటేశ్వర రెడ్డి తమ వాదనలను వినిపించారు. ఈసందర్భంగా తప్పు చేసే వారిపైన కోర్టులు కఠినమైన నిర్ణయాలను తీసుకుంటాయని న్యాయమూర్తి తెలియజేసారు.


జర్పుల శివ


లంచం తీసుకుంటు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ బల్వంత్ రెడ్డి

# సీసీ రోడ్డు బిల్లు మంజూరు కోసం రూ. 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకు పట్టుబడ్డ ఏఈ బల్వంత్ రెడ్డి

బుద్వేల్, జూలై5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో శుక్రవారం సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ ముజాహిద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ మల్లికార్జున్ బృందం ఈ దాడులలో పాల్గొన్నారు. ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా, ఇంజనీరింగ్ విభాగం ఏఈ బల్వంత్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. బండ్లగూడ కాళీ మందిర్ ప్రాంతంలో నివాసం ఉండే బల్వంత్ రెడ్డి గతంలో హౌసింగ్ కార్పొరేషన్ లో పనిచేశారు . ఇటీవల ఆయన రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ లో ఇంజనీరింగ్ విభాగం ఏఈగా పనిచేస్తున్నారు . మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో సంతోష్ నగర్ కు చెందిన ముజాఫరుద్దీన్ రూ. ఆరు లక్షల విలువ చేసే సీసీ రోడ్డు వేశారు. దానికి గాను ఆయనకు రావలసిన ఐదు లక్షల రూపాయల మొత్తానికి బిల్లు ఇవ్వడానికి బల్వంత్ రెడ్డి రూ. 24 వేలు లంచంగా ఇవ్వాలని అడిగాడు. అందుకు కాంట్రాక్టర్ రూ. 15 వేలు ఇస్తానని చెప్పి శుక్రవారం సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో బల్వంత్ రెడ్డికి ఆ డబ్బులు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీ ఖాన్ నేతృత్వంలో ఆయననుగా పట్టుకున్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం

# అగ్రి వర్సిటీకి పదేళ్లుగా పాలకమండలి లేదు

### రెండు ఏళ్లుగా వీసీ లేదు
### వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పడకేసిన పాలన
### వెంటనే వీసీ ని నియమించాలని వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం విజ్ఞప్తి

రాజేంద్రనగర్, జూలై5(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి గత పదేళ్లలో పూర్తిస్థాయిలో పాలక మండలిని నియమించలేదు. పూర్తిస్థాయి పాలకమండలి లేక రైతుల సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లేకపోవడంతో రైతులకు క్షేత్ర స్థాయిలో సమస్యలు ఏర్పడుతున్నాయి. వ్యవసాయ యూనివర్సిటీకి ఉపకులపతి లేకపోవడం బాధాకరమని వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం ఆవేదన వ్యక్తం చేస్తోంది. యూనివర్శిటీ కి వీసీ ని నియమించకపోవడం అత్యంత భాధాకరం అని గుర్తు చేస్తున్నారు. ఇంచార్జిల పాలనలో ప్రగతి లేక, పాలన కుంటు పడుతుందని తెలంగాణ అగ్రికల్చర్ సైంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విద్యాసాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైన విశ్వవిద్యాలయానికి ఉప కులపతిని నియమించి విశ్వవిద్యాలయ పాలన సమగ్రంగా జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. యూని వర్సిటీ అధికారులు పదవి విరమణ చెందిన తర్వాత ఎవరిని నియమించకపోవడం లో మరింత జాప్యం జరుగుతుందన్నారు. ఆర్థిక సంవత్సర మొదలై 4 నెలలు అయినప్పటికే ఇంతవరకు నిధులు లేక పరిశోధనలు పూర్తిస్థాయిలో జరగడంలేదని విశ్లేషకులు అంటున్నారు. ఒకవైపు పదవి విరమణ, మరోవైపు కొత్త వారిని భర్తీ చేయకపోవడంతో కొత్త కళాశాలలలో బోధనలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పడిన కళాశాలలో శాస్త్రవేత్తలు , అధ్యాపకులు, అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంతో పాలన , బోధన సమగ్రంగా జరగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని సమక్షించి రాష్ట్ర ప్రభుత్వ వెంటేనె చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కోరుతోంది. విశ్వవిద్యాలయానికి యుద్ధప్రాతిపాదికన వీసీ ని నియమించి ఇప్పుడున్న అత్కాలిక యూని వర్సిటీ పాలనకు ముగింపు పెట్టాలని కోరుతున్నారు. అధికారుల స్థానంలో కొత్త యూనివర్సిటీ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే నియమించాలని కోరారు. విశ్వవిద్యాలయం పై దృష్టి సారించి వీసీ తో పాటు పాలకమండలిని పూర్తిస్థాయిలో భర్తీ చేసి సమగ్రమైన పాలనకు శ్రీకారం చుట్టాలని శాస్త్రవేత్తల అసోసియేషన్ కోరుతోంది. తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతోంది. విశ్వవిద్యాలయానికి ఉపకులపతిని నియమించాలని, యూనివర్సిటీ అధికారుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ చేయాలని, యునివర్సిటీకి నిధులు తక్షణమే విడుదల చేయాలని, అన్ని పదవులలో తెలంగాణ వారిని మాత్రమే పరిగణన లోకి తీసుకోవాలని కోరారు.


ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో గల బాబూజీ విగ్రహం

# నేడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

బుద్వేల్, జూలై5(ప్రభాత ఉదయం): భారత మాజీ ఉప ప్రధాని, దళిత జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి నివాళులు అర్పించడం జరుగుతుందని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, దళిత నేతలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.


రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టి వేత

కొత్తకోట, జూలై 5(ప్రభాత ఉదయం) కొత్తకోట మండల కేంద్రంలోని మధనాపురం రోడ్డు లోని సాయిబాబా దేవాలయం సమీపంలో అక్రమంగా బొలెరో వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై మంజునాథ రెడ్డి తెలిపారు. ఎస్సై మంజునాథ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. శుక్రవారం బొలెరో వాహనంలో మధనాపురం నుండి షాద్ నగర్ కు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నారని, వాహనాల తనిఖీలల్లో భాగంగా ఈ పీడీఎస్ బియ్యం పట్టుకున్నామని, సివిల్ సప్లయ్ అధికారి నంద కిషోర్ పంచనామా చేసి పిర్యాదు ఇవ్వగా బొలెరో డ్రైవర్ పరమేశ్ తో పాటు వాహన యజమాని వడ్డె శివపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

# శాంతియుతంగా ఆందోళన చేస్తే అరెస్టు చేస్తారా?

### టీజీపీఎస్సీ ముట్టడి..రాజేంద్రనగర్ వ్యాప్తంగా బిజెపి నాయకుల అక్రమ అరెస్టులు..
### రాష్ట్ర యువమోర్చా మీడియా కో ఆర్డినేరటర్ కుక్కునూరి కిరణ్ చారి

రాజేంద్రనగర్,జులై 05(ప్రభాత ఉదయం) గ్రూప్ పోస్టుల సంఖ్య పెంపు,గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి పాటించాలి,జాబ్ క్యాలెండర్,జీవో 46 రద్దు వంటి డిమాండ్లతో నిరుద్యోగులు పోరుబాటపట్టారు.ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయం,కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చారు.30 లక్షల మందితో 'నిరుద్యోగుల మార్చ్' నిర్వహిస్తున్నట్టు తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ప్రకటించింది.అయితే నిరుద్యోగలు మార్చ్‌ను ప్రభుత్వం ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నది.జిల్లాల నుంచి యువతను రాజధానికి రాకుండా అక్రమఅరెస్టులు చేస్తున్నది.హైదరాబాద్ చుట్టూ పికెటింగ్‌లు ఏర్పాటు చేసింది.జిల్లాల నుంచి వస్తున్న ప్రతివాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.రాష్ట్ర యువమోర్చా మీడియా కో ఆర్డినేరటర్ కుక్కునూరి కిరణ్ చారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బిజెపి, బీజేవైఎం నేతలను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అత్తాపూర్ డివిజన్ యువమోర్చా అధ్యక్షులు సుల్గె మణికంఠ,సందీప్,బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువమోర్చా మీడియా కో ఆర్డినేరటర్ కుక్కునూరి కిరణ్ చారి మాట్లాడుతూ...డిసెంబర్‌లో గ్రూపు 2,3 పరీక్షలు నిర్వహించాలని,నిరుద్యోగ భృతి కింద రూ.4 వేలు ఇవ్వాలని,గురుకుల టీచర్ పోస్టుల భర్తీలో రిలింక్విష్‌మెంట్ విధానం అమలుచేయాని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం దిగొచ్చేదాకా వెనుకడుగు వేసేదే లేదంటూ హెచ్చరించారు.నిరుద్యోగుల ఉద్యమానికి రాష్ట్ర బిజెపి యువ మోర్చా సంపూర్ణ మద్దతు ప్రకటించింది.


బిజెపి నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

# పీరం చెరువులోని ఇమ్మానుయేల్ చర్చ్‌లో ప్రార్థన యోధుల సమావేశం

బండ్లగూడ, జూలై5(ప్రభాత ఉదయం): ప్రతిరోజు ఉదయకాలం ప్రార్థనలు చేసే రాజేంద్రనగర్ మండలంలోని ప్రార్థన యోధుల సమావేశం శుక్రవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరం చెరువు ఇమ్మానుయేల్ చర్చిలో జరిగింది. చర్చ్ పాస్టర్, ప్రార్థన యోధుల టీం సభ్యులు రెవరెండ్ రాజారాం, సిస్టర్ స్వర్ణ రాజారాం ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ కె. సుందర్ పాల్ బైబిల్ సందేశాలను అందజేశారు. ప్రార్థన యోధుల టీం సభ్యులు రెవరెండ్ జే పీ పాల్, పాస్టర్ పాల్ దేవరాజ్ లు ఈ సమావేశాలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ కాపరులు ఉదయకాల ప్రార్థనల ద్వారా దేవుడు తమ జీవితాల్లో చేసిన మేళ్లను సాక్షాల రూపంలో వివరించారు. రాజేంద్రనగర్ మండల పాస్టర్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి స్వర్ణ కుమార్, పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కమిటీ సభ్యులు రెవరెండ్ సామ్యూల్ రాజ్, రెవరెండ్ డి. ఆనంద్ పాల్, రెవరెండ్ ఎన్ .రవికుమార్ లతోపాటు పలువులు పాస్టర్లు, పాస్టరమ్మలు పాల్గొన్నారు.


ప్రార్థన యోధుల సమ్మేళనం లో పాల్గొన్న సేవకులు, సేవకురాళ్ళు, విశ్వాసులు


బైబిల్ సందేశాలను అందచేస్తున్న రెవరెండ్ కె సుందర్ పాల్


రెవరెండ్ రాజారాం


రెవరెండ్ పి స్వర్ణ కుమార్


సిస్టర్ స్వర్ణ రాజారాం



## ఇలాంటి చెత్తప్రశ్నలు అడక్కండి..

సోషల్ మీడియా పుణ్యమా అని అభిమానులతో ఈజీగా ఇంటరాక్ట్ అవ్వగలుగుతున్నారు నేటి కథానాయికలు. ఈ విషయంలో ఎక్కువగా ఉత్సాహం చూపే కథానాయిక శృతిహాసన్. ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టా ద్వారా ఫ్యాన్స్‌తో చిట్‌చాట్ నిర్వహిస్తుంటారామె. ఇటీవల నిర్వహించిన చిట్‌చాట్‌లో ఫాలోవర్స్ అడిగిన ప్రశ్నలకు ఆసక్తికరంగా సమాధానాలిచ్చేసింది శృతిహాసన్. ప్రేమ అనే పదానికి అర్థం చెబుతూ 'అదొక అద్భుతమైన భావన. ప్రతి మనిషినీ విజయం వైపు నడిపించేది ప్రేమే. ఈ సందర్భంగా సమాజానికి నేను చెప్పేది ఒక్కటే. అందరూ తాము చేసే పనిని ప్రేమించండి.' అని చెప్పుకొచ్చింది శ్రుతి. ఇంతలో ఓ నెటిజన్ 'పెళ్లెప్పుడు చేసుకుంటారు?' అనడగ్గా.. శ్రుతి కాస్తంగా అసహనం వ్యక్తం చేస్తూ.. 'నేను చేసుకోనుసార్..' అని ఫన్నీ రిట్కప్లై ఇచ్చేసింది. మీ భాగస్వామికి ఉండాల్సిన అర్హతలు? అని మరో నెటిజన్ అడగ్గా.. 'ఇది 2014.. దయచేసి ఇలాంటి చెత్త ప్రశ్నలు అమ్మాయిల్ని అడగడం ఆపేయండి. వారికి ఎలా సంతోషం అనిపిస్తే అలా బతకనివ్వండి. ఇలాంటి ప్రశ్నలు వినడానికి సిల్లీగా ఉంటాయి' అంటూ ఇరిటేట్ అయ్యింది శృతిహాసన్. 'మీరు ప్రస్తుతం సింగిలా?' అనడిగితే.. 'ఇలాంటి ప్రశ్నలు నాకు నచ్చవ్' అంటూనే 'రిలేషన్ కోసం ఎదురుచూస్తున్నాను' అని సమాధానమిచ్చింది శృతిహాసన్. ఢిల్లీకి చెందిన ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో ఆమె నాలుగేళ్లు రిలేషన్‌లో ఉండి, ఇటీవలే బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే.


## అసలు కథంతా ముందున్నది

### కల్కి సీక్వెల్‌పై నాగ్ అశ్విన్ వ్యాఖ్య




ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నిర్మాత పలు సందర్భాల్లో దాని గురించి మాట్లాడారు. తాజాగా మొదటిసారి నాగ్ అశ్విన్ 'కల్కి' సీక్వెల్‌పై స్పందించారు. అసలు కథ మొదలయ్యేది పార్ట్2లోనే అంటూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. సీక్వెల్‌కు సంబంధించి నెలరోజుల షూటింగ్ చేశాం. దానిలో 20శాతం బెస్ట్‌గా వచ్చింది. ఇంకా ముఖ్యమైన యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది. వాటిని కొత్తగా ప్రారంభించాలి. ఈ సీక్వెల్‌లో కమల్ హాసన్, ప్రభాస్ , అమితాబ్ మధ్య భారీ యాక్షన్ సన్నివేశాలుంటాయి. అశ్వత్థామ, కర్ణుడు, యాస్కిన్‌ల మధ్య శక్తిమంతమైన ధనుస్సు కీలకం కానుందని అన్నారు. యాస్కిన్ పాత్రకు సీక్వెల్‌లో నిడివి ఎక్కువ ఉంటుందని ఇటీవల కమల్ కూడా చెప్పారు. దీంతో 'కల్కి2'పై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు వస్తోన్న ఆదరణపై నాగ్ అశ్విన్ సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రేక్షకులు దీన్ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. ఎంతోమంది ఆడియన్స్ ఒకసారి కంటే ఎక్కువసార్లు దీన్ని వీక్షిస్తున్నారు. సినిమా విజయం సాధించిందని చెప్పడానికి అదే సంకేతం' అంటూ ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు.

జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటి వరకు రూ.700కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు చిత్రబృందం తెలిపింది. త్వరలోనే ఈ సైన్స్ ఫిక్షన్ రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు అంటున్నారు. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రంలో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టు కున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంటీ÷టైర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్.. చివరిలో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు. ఇప్పుడు నాగ్ అశ్విన్ కామెంట్స్‌తో అవి రెట్టింపయ్యాయి.




## భారతీయుడు-2 రన్‌టైమ్ 3.04 గంటలు

### సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్

ప్రముఖ నటుడు కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భారతీయుడు 2'సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా వస్తోంది. తాజాగా ఈ యాక్షన్ థ్రిల్లర్ సెన్సార్ పూర్తి చేసుకుంది. కొన్ని సూచనలు ఇస్తూ సెన్సార్ బోర్డు దీనికి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. 'భారతీయుడు 2' రన్‌టైమ్ ఏకంగా 3.04 గంటలు ఉంది. కొన్ని సన్నివేశాల్లో ఉపయోగించిన పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డ్ చిత్రబృందాన్ని సూచించింది. ఇంత నిడివి ఉన్న చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవాలంటే అందుకు తగిన కథ, కథనాలు ఉండాలి. అయితే శంకర్ ఈ విషయంలో పూర్తి విశ్వాసంతో ఉన్నారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ అన్ని సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయన్నారు. జులై 12న ఈ సినిమా విడుదల కానుంది. ఇటీవల వచ్చిన 'యానిమల్', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' చిత్రాలు మూడు గంటలకు పైగా రన్‌టైమ్‌తో విడుదలయ్యాయి. ఇప్పుడు వీటి జాబితాలో కమల్ హాసన్ 'భారతీయుడు 2' చేరింది. ఆ సినిమాలన్నీ విజయం సాధించి కలెక్షన్ల వర్షం కురిపించాయి. ఇప్పటికే 'భారతీయుడు 2'పై భారీ అంచనాలున్న నేపథ్యంలో ఈ చిత్రం కూడా మంచి వసూళ్లు సాధించడం ఖాయమని సినీప్రియులు అభిప్రాయ పడుతున్నారు. 'భారతీయుడు' 1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది. సేనాపతి పాత్రలో కమల్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. అవినీతిపై ఉద్దం చేసే లక్ష్యంతో చిత్ర కథ నడవనుంది.



పత్తి కుంటలో శుభ్రత పనులను ప్రారంభిస్తున్న బిజెపి నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధి వై శ్రీధర్

### గణేష్ నిమజ్జనానికి చెరువుల ఆధునీకరణ పనులకు

## శ్రీకారం చుట్టిన ఉత్సవ కమిటీ

**పత్తి కుంట,హనుమాన్ సాగర్ ల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, గణేష్ నిమజ్జనానికి ముస్తాబు..**

**గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ముమ్మరంగా పనులు..**

రాజేంద్రనగర్, జూలై5(ప్రభాత ఉదయం) గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని రాజేంద్రనగర్ పత్తి కుంట,హనుమాన్ సాగర్ లను జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో శుభ్రం చేసే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.గురువారం నుండి జెసిబి ద్వారా రెండు ట్రాక్టర్స్ తో మట్టి,చెత్త,పేరుకుపోయిన ముళ్ళకంపలను తొలగిస్తున్నారు.గత నెల జూన్ లో రాజేంద్రనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జోనల్ కమిషనర్ వెంకన్నకు చెరువులు శుభ్రం చేయమని వినతి పత్రం అందజేశారు.వర్షాలు కురిసే ముందే పత్తి కుంట శుభ్రం చేయాలి జోనల్ కమిషనర్ కు విన్నవించారు.వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ సర్కిల్ అధికారులకు ఆదేశించారు.ఈ మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్,ఇంజనీరింగ్ ఈఈ నరేందర్ గౌడ్,ఏఈ వెంకోబా సహకారంతో పనులు చేపడుతున్నారు.ఈ పనులను గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు వై.శ్రీధర్ జి.బాబురావు,భాస్కర్ యాదవ్,తోండుపల్లి మల్లేష్, పవన్ రాజ్, డి.యాదగిరి,జంగయ్య,భీమయ్య పర్యవేక్షణలో జరుగుతున్నాయి.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల కమిటీ ప్రతినిధి వై.శ్రీధర్ మాట్లాడుతూ...గణేష్ నిమజ్జనం లోపే పత్తికొండ,హనుమాన్ సాగర్ లను శుభ్రం చేస్తున్నామని తెలిపారు.వర్షాలు కురుస్తున్నడంతో చెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి నిమజ్జనానికి ఏర్పాట్లు చేసి జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు.నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చెరువులు,కుంటలను సుందరీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు.

### పాలమూరు సమగ్ర అభివృద్ధికి

## కృషి చేస్తా: ఎంపీ డీకే అరుణ

**ఎంపీ డీకే అరుణ కు నియోజకవర్గ సమస్యలు వివరించిన బిజెపి ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి**



పాలమూరు ఎంపీ డీకే అరుణ ను సన్మానిస్తున్న దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి

దేవరకద్ర, జూలై5(ప్రభాత ఉదయం) పాలమూరు సమగ్ర అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు. శుక్రవారం ఇటీవల పార్లమెంటు సభ్యురాలుగా ఎంపికైన డీకే అరుణ దేవరకద్ర నియోజకవర్గం వివిధ మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జిలు, జిల్లా , రాష్ట్రస్థాయి నాయకులతో సమావేశమై ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మాట్లాడుతూ... కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రగతి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పనులను ప్రతి నాయకుడు కార్యకర్త చైత్ర స్థాయిలో తీసుకెళ్లి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. తాను ప్రజలకు పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తన ప్రాంతాలలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ డీకే అరుణ సూచించారు. దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి ,పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గ వివిధ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , పార్లమెంటు ప్రబారి కె వి ఎల్ ఎన్ రాజు, రాష్ట్ర నాయకులు ఎగ్గని నరసింహులు , రవీందర్ రెడ్డి , మండలాల అధ్యక్షులు, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నాకు ధైర్యాన్నిచ్చి నడిపించిన

## అందరికీ కృతజ్ఞతలు

**కొత్తకోట జడ్ పి టి సి, డ్ పి వైస్ ఛైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్**



కొత్తకోట, జూలై 5(ప్రభాత ఉదయం) తనకు ధైర్యం ఇచ్చి ముందుకు నడిపించిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరికీ కొత్తకోట జడ్పిటిసి, డ్పీవైస్ ఛైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. శుక్రవారం కొత్తకోట మండలం జడ్పి టిసిగా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసు కున్న సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడు దల చేశారు. మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ సహకారంతో దేవరకద్ర మా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆశీర్వాదంతో తనకు డ్పీటీసీగా, డ్పీవైస్ ఛైర్మన్ గా అవకాశం కల్పించిన కొత్తకోట మండల ప్రజలకు, నాయకులకు, కార్యక ర్తలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరు పేరున నా కృతజ్ఞతలు చెప్పారు. రాజకీయంగా ఒక ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఉన్న నాకు మేమున్నామని ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులకు, మా డ్పీటీసీ విశ్వేశ్వర్, మా ఎంపీపీ గుంత మౌనిక కు, సి డి సి ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి ,టిఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, గిన్నె కొండారెడ్డి, మాజీ సిడిసి ఛైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు, తోటి జడ్పిటిసిలకు, ఎంపీపీలకు, సర్పంచులకు, ఎంపీటీసీలకు, డిప్యూటీ సర్పంచులకు, ప్రభుత్వ గ్రామ, మండల , జిల్లా స్థాయి, మండల పరిషత్, జిల్లా పరిషత్, మహిళా సంఘాల, మహిళా శిశు సంక్షేమ శాఖ, అంగన్వాడి, అధికారులు , సిబ్బందికి నా కృతజ్ఞతలు. జెడ్పిటిసిగా నన్ను, నేను చేసిన కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేసిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన విలేకరులకు, సోషల్ మీడియా ప్రతినిధులకు నా ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని తెలిపారు. మా ఈ ప్రయాణం సజావుగా సాగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

### ఈనెల 10 నుంచి 12వ తేదీలలో

## వ్యవసాయ డిప్లొమా కోర్సుల కౌన్సిలింగ్



హైదరాబాద్ (రాజేంద్రనగర్),జూన్5(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పాలిటెక్నిక్ లు, విశ్వవిద్యాలయం చే గుర్తింపు పొందిన ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో రెండు సంవత్సరముల వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ డిప్లొమా కోర్సులు, మూడు సంవత్సరముల డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాలకు ఈనెల 10వ తేదీ నుంచి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ ఆర్ రఘురాంరెడ్డి తెలిపారు. ఈ కౌన్సిలింగ్ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాలీసెట్- 2024 ర్యాంకులు పొందిన అభ్యర్థులను మెరిట్ , రిజర్వేషన్ నిబంధనల ప్రకారముగా ప్రవేశాలు నిర్వహిస్తారు. ఈ కౌన్సిలింగ్ కి సంబంధించిన షెడ్యూల్ , అభ్యర్థులు తీసుకురావలసిన సర్టిఫికెట్లు, ఫీజు తదితర వివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.pjtsau.edu.inను చూడగలరు. అభ్యర్థులు కౌన్సిలింగ్ కు షెడ్యూల్ ప్రకారం వారి ర్యాంకుల వారిగా కౌన్సిలింగ్ కు హాజరుకావాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామి రెడ్డి తెలియజేశారు.

## గాంధీ భవన్ మెట్లెక్కిన గద్వాల పంచాయతీ

**గద్వాల ఎమ్మెల్యే బండ్లకు లైన్ క్లియరెన్స్**

**గాంధీ భవన్ ముందు నిరసన తెలుపుతున్న సరితా అభిమానులు**



గాంధీభవన్ ముందు ఆందోళన చేస్తున్న గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై5(ప్రభాత ఉదయం) గద్వాల రాజకీయాలు గాంధీభవన్ మెట్లు ఎక్కాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లోకి చేరుతున్నట్లు అధిష్టానం నుంచి లైన్ క్లియరెన్స్ అందడంతో ఇక చేరిక లాంఛనమే అని అందరూ బావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గద్వాల ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయిన మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య గురువారంతో తన పదవీకాలం ముగిసింది. ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి హామీ దక్కకపోవడంతో సరిత వర్గంలో ఆందోళన మొదలైంది. అప్పటికేబబీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధం కావడంతో గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి వస్తే తమ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందేమో అని సరిత వర్గీయులు ఆందోళన బాట పట్టారు. గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ లోకి రానిచ్చేది లేదంటూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గత రెండు రోజులుగా మాజీ జెడ్పి చైర్మన్ సరితా తిరుపతయ్య అనుచరులు తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపట్టి అదిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది.. ఐతే శుక్రవారం మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత భారీగా తన అనుచరులతో కలిసి హైదరాబాద్ లోని గాంధీ భవన్ కు చేరుకున్నారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ని ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవొద్దంటూ ఆమె కాంగ్రెస్ పెద్దలు కలసి విన్నవించారని సమాచారం. గతంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి నివాసం లో గద్వాల ఎమ్మెల్యే రాకను తీవ్రంగా వ్యతిరేకించరని తెలిసింది. ఐతే సరితా తిరుపతయ్య అనుచరులు మాత్రం గాంధీ భవనం ముందు నిరసన చేసి ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... సరితా తిరుపతయ్య నాయకత్వంలోనే గద్వాల నియోజకవర్గం ఉండాలని, సరితకు తగు సముచిత స్థానం కల్పించాలని అనుచరులు అదిష్టానాని కోరుతున్నారు. ఏది ఏమైనా గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్లను కాంగ్రెస్ లో చేర్చుకోవద్దంటూ సరిత అనుచరవర్గం చేస్తున్న ఆందోళనలు రాష్ట్ర రాజదానికి చేరుకోవడంతో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉద్రిక్తం చేస్తారా లేక అదిష్టానం ఆందోళనకు తెరదింపుతుందా వేచిచూడాలి మరీ

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.